నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
20 సోమవారం, మే 2024 పేజీలు: 08

# కౌంటింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్ న్యూస్ : సాధారణ ఎన్నికల్లో భాగంగా కౌంటింగ్ ప్రక్రియ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని, జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ అధికారులకు సూచించారు.ఆదివారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణారావుతో కలిసి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాట్ల గురించి అధికారులకు సూచన సలహాలు, ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని విధాల సన్నద్ధంగా ఉండాలని, ఇందుకోసం ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో బ్యారికేడింగ్ పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో బందోబస్తుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు.. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కౌంటింగ్ కేంద్ర పరిసరాల్లో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కౌంటింగ్ సరళి సజావుగా జరిగేందుకు సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఎన్నికల నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

# రాజంపేటలో కిడ్నాప్ కలకలం

**వృద్ధురాలిని కిడ్నాప్ చేసిన గుర్తు తెలియని వ్యక్తులు**
**మన్నూరు ఆంజనేయ స్వామి గుడి వద్ద ఘటన**
**పట్ట పగలే అపహరణ**
**కుటుంబ కలహాలే కారణం అంటున్న కుమారులు**
**పోలీసుల దర్యాప్తు**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : రాజంపేటలో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలి కిడ్నాప్ కలకలం రేపింది. ఆదివారం ఉదయం మన్నూరు అజనేయస్వామి గుడి సమీపంలో కొందరు వ్యక్తులు అందరూ చూస్తుండ గానే కిడ్నాప్ చేసిన సంఘటన చూసి ప్రజలు స్థానికులు భయభ్రాతల గురయ్యారు. వివరాల్లోకి వెళ్తే నల్ల తిమ్మయ్యగారిపల్లి చెందిన కుడుముల లక్ష్మీనరసమ్మ అనే మహిళ గత మూడేళ్లుగా మన్నూరు సమీపంలో నివాసముంటుంది. ఈమె కుమారులు కువైట్ లో ఉండడం వలన, అలాగే కుటుంబ కలహాల వలన ఈమె పై గతంలో కూడా దాడులు జరగడంతో ఈమె గత మూడేళ్లుగా మన్నూరులో కాపురం ఉంటుంది. అయితే గత కొంతకాలం క్రితం ఈమె కుమారుడు పై, ఈమెపై ఈమె కోడలు గృహహింస కేసు పెట్టడం, ఆ కేసు కోర్టులో నడుస్తుండడంతో వీరి కుటుంబం మధ్య తరచూ గొడవలు జరుగుతున్న సమయంలో ఈమె ఒంటరిగా మన్నూరులో నివాసం ఉండడం, గత రెండు రోజులుగా 4లో

# గ్రామాల్లో భయం... భయం...



**ఫలితాల తర్వాత పరిస్థితి ఏంటో? పరస్పర సవాళ్లతో అటుడుగుతున్న గ్రామాలు,,,**
**నాయకులేమో విదేశాలకు, విలాసవంత జీవితాలకు గ్రామాలలోని క్యాడర్ దారేటు?**
**శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు రంగం సిద్ధం,,**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : ఎంకి పెళ్లి సుబ్బిచావుకు వచ్చిందనే సామెత లాగా, ఎన్నికల సమయంలో నాయకులు చేసే ఓవరాక్షన్, సవాళ్లు, ప్రతి సవాలతో గ్రామాలలో ఘర్షణ వాతావరణం ఏర్పడి పరస్పర దాడులు కొనసాగడంతో ప్రస్తుతం కడప అన్నమయ్య జిల్లాలోని అనేక గ్రామాలలో భయం భయంగా వాతావరణం కనిపిస్తుంది. ఇందుకు ప్రధాన కారణం నాయకుల అతి ఉత్సాహమే. అగ్ర నాయకుల వద్ద మెప్పు పొందడానికో లేక తమ నియోజకవర్గంలో తమ పార్టీని గెలిపించడం కోసమో, పోలింగ్ సమయంలో ఎదుటి పార్టీకి సంబంధించిన ఏజెంట్లను భయపెట్టడానికి చేసే హంగామా మూలంగా అనేక గ్రామాలలో ఘర్షణ వాతావరణం ఏర్పడి ప్రస్తుతం అనేక ప్రాంతాలలో గొడవలు, అల్లర్లతో అట్టుడుకుతుంది. రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడం కోసం చేసే ఈ విన్యాసాల వలన శాంతి భద్రతలను అదుపులో ఉంచేందుకు పోలీసులు అష్ట కష్టాలు పడుతున్నారు. అలాగే అనేక ప్రాంతాలలో జరిగిన ఘర్షణలతో ఇప్పటికే అనేకమంది పోలీసులు వేటుకు గురయ్యారు. అయితే పోలింగ్ సమయంలోనూ అటు తర్వాత కార్యకర్తలను, ద్వితీయ శ్రేణి నాయకులను ఘర్షణ వాతావరణంకు ప్రేరేపించిన నాయకులు మాత్రం ప్రస్తుతం గ్రామాలు వదిలి పెద్ద పెద్ద నగరాలకు, విదేశాలకు పయనమయ్యారు. మరి వారి మాటలు నమ్మి గ్రామాలలో ఉండే వ్యక్తులను, పక్కింటి వారిని, పక్క సందు వారిని, ఇతర పార్టీల వారితో గొడవ పడిన సామాన్య కార్యకర్తలు మాత్రం కేసుల్లో ఇరుక్కుని జీవితాన్ని బుగ్గి పాలు చేసుకుంటున్నారు. అసలు పోలింగ్కు ముందు, పోలింగ్ సమయంలో, పోలింగ్ తర్వాత కూడా పరిస్థితులు గ్రామాలలో ఇలా ఉన్నాయంటే , మరి ఫలితాలు వచ్చాక పరిస్థితి ఎలా ఉంటుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అయితే కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్లు గ్రామాలలో శాంతి భద్రతల సమస్యలను సృష్టించే వ్యక్తులపై పోలీసు అధికారులు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు రంగం సిద్ధం చేశారు.

**రెచ్చగొట్టిన వారు సేఫ్, వారి మాటలు విన్నవారికి ఇబ్బందులు**

రేపు ఫలితాలలో ఏ పార్టీ గెలిచిన నాయకులు మాత్రం సేఫ్ గానే ఉంటారని, కానీ వారి మాటలు విని గొడవలకు అల్లలకు వెళ్లే 6లో

# రాయచోటి కుర్చీ గడికోటదా.. మండిపల్లిదా...?



**మౌత్ టాక్ పరంగా టిడిపి**
**భౌతిక టాక్ పరంగా వైసిపిదే**
**ఇరు పార్టీలు మేకపోతు గాంబీర్యం ప్రదర్శన**

రామాపురం, మేజర్న్యూస్ : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి కడప జిల్లాలో వైసీపీ కంచుకోటగా ఉన్న రాయచోటి నియోజకవర్గం లో ఎవరిది పై చేయి సాగుతుందో ఇంతవరకు అంత చిక్కడం లేదు. ఇది ఇలా ఉంటే వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో మరియు రాయచోటి జిల్లా కేంద్రంగా అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఈసారి 2019 కంటే ఎక్కువగా వైసీపీకి రాయచోటి ఓటర్లు మొగ్గు చూపారని వైసీపీ వారు చెప్తుండగా, రాయచోటి నియోజకవర్గం లో మూడుసార్లు శాసనసభ్యులుగా ఉండి ప్రజలకు చేసింది ఏమీ లేదని గత ఐదు సంవత్సరాలలో అధికారాన్ని ఉపయోగించుకొని అరాచకాలు క కక్ష, కవింపు చర్యలు కు పాల్పడి రాయచోటి నియోజకవర్గం ప్రజలను ఓటర్లను చాలా ఇబ్బందులకు గురిచేశారని దీనివల్ల రాయచోటి నియోజకవర్గం ఓటర్లు విసిగి చెంది టిడిపి పార్టీకి మొగ్గుచూపి అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ఎంతో కృషి చేశారని టిడిపి పార్టీ శ్రేణులు అంటున్నారు. మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి నియోజకవర్గంలో మొత్తం 255168 ఓటర్స్ ఉండగా లక్కిరెడ్డిపల్లి,22,079, రామాపురం22,063, రాయచోటి రూరల్ 16,671, రాయచోటి అర్బన్,57,403, గాలివీడు,30,695, చిన్నమండెం 20,941, సంబేపల్లి 24,040, మొత్తం1,97,463 ఓటర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో పురుషుల కంటే ఎక్కువగా 101031 మంది స్త్రీలఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా 96426 మంది పురుషుల ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019 ఎన్నికల కంటే ఈసారి ఎక్కువగా పోలింగ్ నమోదు కావడంతో ఈసారి కూడా వైసిపి జెండా ఎగరవేస్తుందని వైసిపి పార్టీ వారు చెప్పుకొస్తున్నారు. రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పైన ఉన్న వ్యతిరేకతతో నే 2019 కంటే ఈసారి ఎక్కువ 8లో

# ఫలరాజు ఎక్కడ?

**మార్కెట్లో కానరాని మామిడి**
**వాతావరణ మార్పులతో తగ్గిన దిగుబడి**
**ఈ ఏడాది మామిడి రైతులకు నష్టమే**
**వేలాది రూపాయలు వెచ్చించిన చేతికందని పంట**
**తగ్గిన దిగుబడితో ధరలు కొండెక్కాయి**
**కొనలేని తినలేని పరిస్థితుల్లో మామిడి**



8 లో

# ఉరుములు మెరుపులతో దద్దరిల్లిన రైల్వేకోడూరు



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలో ఆదివారం సాయంత్రం ఉన్నట్టుండి భారీ ఉరుములతో కూడిన వర్షం పడడంతో జనజీవనం స్తంభించింది. ముఖ్యంగా దాదాపు గంటపాటు ఉరుములు, మెరుపులు కూడిన వర్షం రావడంతో రోడ్డుపైకి ఎవరు రాకుండా నిలిచిపోయారు. ఉరుములతో ప్రజలు ఉక్కిరిబిక్కిరిగా అయ్యారు. కాగా ఇటీవల రెండు నెలలుగా ఎండకు తట్టుకోలేక పోయిన ప్రజలు ఈ వర్షంతో ఊపిరిప్పించు కున్నారు. అదేవిధంగా ఉన్నట్టుండి గాలి వర్షం రావడంతో మామిడి రైతులు అరకు తోట రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. ముందుగానే అరాకొర కాసిన మామిడికాయలు ఈ గాలి వానతో అసలు లేకుండా పోయాయని రైతులు వాపోతున్నారు.

# సుందరయ్య 39వ వర్ధంతి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్లలోని జిబి నగర్ సిపిఎం పార్టీ ఆఫీసు నందు 39వ సుందరయ్య వర్ధంతి పేదలు బలహీన వర్గాలైనటువంటి పేద ప్రజల మధ్యలో పార్టీ ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పోరు మామిళ్ల మండల కార్యదర్శి యన్ భైరవ ప్రసాద్ మాట్లాడుతూ.... ఆధునిక రాజకీయాల్లో విలువలు పాటించే వారు చాలా తక్కువ.సుందరయ్య వంటి వారు రాజకీయాల్లో అరుదుగా ఉంటారు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన ఆయన అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి. తన పేరులోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నారు. ఆయన నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపే వారన్నారు. కార్యక్రమంలో సిపిఎం పోరుమామిళ్ల మండల కమిటీ సభ్యులు గౌసియా బేగం బీబి దుగ్గయ్య, లక్ష్మమ్మ, రంతున్నీ, ఫాతిమా వెంకటమ్మ, గుర్రమ్మ హుజూరున్ పాల్లోన్నారు.

# కోదండ రామాలయంలో భక్తుల రద్దీ



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ ఆంధ్ర భద్రాద్రిగా పేరు పంపిన ఒంటిమిట్ట కోదండ రామాలయం ఆదివారం భక్తుల రద్దీతో కిటకిటలాడి నది. ప్రస్తుతం వేసవి సెలవులు కొనసాగుతున్న నేప థ్యంలో విద్యార్థులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఏకశిలపై వెలసిన సీతారామ లక్ష్మణ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. ఆలయం యొక్క శిల్ప సంపదను చూచి కొనియాడారు.

# శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీలో శ్రీ కాళహస్తిశ్వరుని సన్నిధిలో, మహాశివుడిని ఆదివారం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు.

# గ్రంధాలయంలో వేసవి శిక్షణ తరగతులు



రామాపురం మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రామాపురం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు జరుగుతున్నాయని గ్రంథాలయాధికారి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు వేసవి సెలవులు ఇచ్చిన దృష్ట్యా వారి సమయం వృధా కాకుండా ఉండేందుకు స్థానిక గ్రంథాలయాల్లో వారి యొక్క సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. గ్రంథాలయాల్లో మ్యాగజైన్లు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థుల జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని అంతేకాకుండా వారి సమయం పుస్తకాల వైపు మళ్ళించుకోవాలని సూచించారు. గ్రంథాలయంలో ఆటపోటీలకు సంబంధించిన క్యారన్‌బోర్డు చెస్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జూన్ 7వ తేదీ వరకు జరిగే వేసవి శిక్షణ తరగతు లకు మంచి స్పందన వస్తున్నదని ప్రతిరోజు విద్యార్థులు గ్రంధా లయాలకు వచ్చి తమ విలువైన సమయాన్ని పుస్తకాలకు కేటాయిస్తున్నారని ఆయన చెప్పారు.

# కారు స్కూటర్ ఢీకొని మహిళ మృతి

## యువకునికి తీవ్ర గాయాలు



రామాపురం మేజర్ న్యూస్: : కర్నూలు చిత్తూరు 40వ జాతీయ రహ దారి రామాపురం మండలం చిట్లూరు పంచాయతీ. ఆదర్శ పాఠశాల సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు– స్కూటర్ ఢీకొని షేక్ మహబూబ్ జాన్( 47) అనే మహిళ అక్కడి కక్కడే మృతి చెందింది. ఆమె కుమారుడు షేక్ మహమ్మద్ అలీ కి తీవ్ర గాయాలు అయినట్లు ఎస్సై ఎల్ వి ప్రసాద్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం మండలం గువ్వల చెరువుకు చెందిన షేక్ మహబూబ్ జాన్ ఆమె కుమారుడు షేక్ మహమ్మద్ అలీ ఆమె కుమార్తె వివాహం కోసం పత్రికలు పంచడానికి రాయచోటికి 26 92 నెంబర్ గల స్కూటర్‌లో గువ్వల చెరువు నుంచి రాయచోటి వైపు వెళ్తుండగా మార్గమధ్యలో ఆదర్శ పాఠశాల సమీపానికి వెళ్ళగానే రామాపురం మండల కేంద్రానికి చెందిన సెల్ పాయింట్ భాస్కర్ ముందు కారులో రాయచోటికి వెళుతూ సడన్గా వెనుక వైపుకు తిరిగి వస్తుం డగా వెనుకవైపునే ఉన్న స్కూటర్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో మహిళ అక్కడి కక్కడే మృతి చెందగా ఆమె కుమారుడు షేక్ మహమ్మద్ అలీ కి తీవ్ర గాయాలు అయ్యాయి. కారు స్కూటర్‌ను ఢీకొని అక్కడ నుంచి వెళ్ళిపోయిం దని వెంటనే రామపురం పోలీసులు వెంబడించి కారును స్వాధీన పరుచుకొని డ్రైవర్ను అదుపులో తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని శవ పరీక్షకై రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి భర్త. ఇద్దరు కుమారులు. ఇద్దరు ఉన్నారు. శివ పరీక్ష అనంతరం శవాన్ని తమ బంధువులకు అప్పగించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎల్ వి ప్రసాద్ రెడ్డి తెలిపారు .

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

## రూరల్ సీఐ నాగరాజు

పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : జూన్ ఆరవ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని ఈ సమయంలో ఎటువంటి ఘర్షణలకు పాల్పడినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని కడప రూరల్ సి. ఐ.నాగరాజు హెచ్చరించారు. ఆదివారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు అనంతరం టపాసులు కాల్చడం,ఈలలు కేకలు వేయడంనిషిద్ధమన్నారు.జూన్ ఆరవ తేదీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని చట్టాన్ని అతిక్రమించి ప్రవర్తించే వారిపై తీవ్ర చర్యలు ఉంటాయన్నారు. బైండోవర్ కేసులు ఉన్నవారు ఘర్షణలకు పాల్పడితే వారికి గ్రామ బహిష్కరణ సైతం విధిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ హరి ప్రసాద్ పాల్గొన్నారు.

# సంక్షేమానికి పెద్దపీట వేసిన ఓటర్లు

## రామిరెడ్డి ధ్వజారెడ్డి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రాష్ట్రంలో అభివృద్ధి వైపే ఓటర్లు ఓటు వేశారని రైల్వే కోడూరు మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజా రెడ్డి అన్నారు. ఆదివారం రైల్వేకోడూరు మండలం లోని కేసి అగ్రహారం లోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అభివృద్ధి వైపే ఓటర్లు మహిళలు ఆయన అన్నారు. టిడిపి, జనసేన, బిజెపి ఎన్ని పన్నాగాలు వేసిన ఓటర్ల వద్ద పనిచేయలేదని ఆయన అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో అభివృద్ధి ని సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమాన్ని నడిపారని అన్నారు. ప్రజలు కూడా ముఖ్యంగా అత్యధికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైపే మక్కువ చూపారని ఆయన అన్నా రు. రైల్వే కోడూరు మండలంలో ఎన్నో కుయుక్తులు కుట్రలు పన్ని వైసీపీపై దృక్పచారం చేశారని అవి ఎట్టకేలకు ఫలించలేదని అన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రజా ఆశీస్సులతో విజయాన్ని సాధిస్తారని అన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని అన్నారు. ఫలితాలు నాలుగు తర్వాత ప్రజా అభిప్రాయ సేకరణ తెలుస్తుందని రామి రెడ్డి ధ్వజరెడ్డి అన్నారు.

# అర్ధరాత్రి రెండు షాపుల్లో దొంగతనం... 70 వేలు దోపిడి



రామాపురం మేజర్ న్యూస్: మండల కేంద్రమైన రామాపురంలో మూడు రోడ్ల కూడలిలో శనివారం అర్ధరాత్రి రెండు షాపులకు తాళాలు పగలగొట్టి దాదాపు రూ 70 వేలు రూపాయల వరకు చోరీకి గురైనట్లు ఎస్సై వివిఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. పోలీసులు ఇచ్చిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో లక్కిరెడ్డిపల్లె క్రాస్ రోడ్డులో ఉన్న ఆర్ఎంపీ డాక్టర్ గంప వెంకటరమణ మందుల షాపులో. బాదుల్లా సంబంధించిన స్వీట్ బేకరీ దుకాణం షాపుల్లో తాళాలు పగలగొట్టి చోరీ చేశారని అన్నారు. ఈ రెండు షాపుల తాళాలు పగలగొట్టి దాదాపు రూ 70 వేలు రూపాయల వరకు చోరీ చేసినట్లు బాధితులు రామాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. సీసీ కెమెరాలు ద్వారా దొంగతనం చేస్తున్న వారిని త్వరలో గుర్తించి దొంగలను పట్టుకుంటామన్నారు. ఈ విష యంపై రాత్రులు పూట ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మెరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎల్ వి ప్రసాద్ రెడ్డి తెలిపారు.

# ఎయిడ్స్ మృతుల ఆత్మ శాంతి కోసం కొవ్వొత్తుల ర్యాలీ




పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: అంతర్జాతీయ కొవ్వొత్తుల సంస్మరణ దినం సందర్భంగా ఆదివారం డాక్టర్ వైయస్ఆర్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణ లో ఎయిడ్స్ నియంత్రణ విభాగం వారి ఆధ్వర్యంలో హెచ్ ఐ వి/ ఎయిడ్స్ కారణంగా మరణించిన వారి ఆత్మశాంతి కలిగించేందుకు ఆసుపత్రి సిబ్బంది శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఆసుపత్రి నుండి ప్రారంభమైన ఈ శాంతి ర్యాలీ డాక్టర్ విజయ్, సబ్ యూనిట్ అధికారులు సతీష్ కుమార్, సుబ్రహ్మణ్యం ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కొవ్వొత్తులు వెలిగించి శాంతి ర్యాలీని ప్రారం భించారు.ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ విజయ్ మాట్లాడుతూ హెచ్ ఐ వి/ఎయిడ్స్ రోగుల పట్ల వివక్ష వీడి ప్రేమ తో మెలగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం రక్తనిధి, ఐసీటీసీ ల్యాబ్ టెక్నీషియన్‌లు మహమ్మద్ రఫీ, నాగేష్, ఆసుపత్రి స్టాఫ్‌నర్సులు, సిబ్బంది చంద్రకళ, సేవాసమితి సభ్యులు రాజా, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉలిమెళ్ల లేక్ ఫ్రంట్‌లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: సంస్కృతి సాంప్రదాయాల సమాహారం డా. వైయస్సార్ ఉలిమెళ్ల లేక్ ఫ్రంట్, పులివెందుల లో వారాం తపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా తేది ఆదివారం సాయంత్రం 5.50గంటల గంటల నుండి రాత్రి 8.00గంటల వరకు చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లె కళాతరంగిణి సంస్థ రాజేష్ బాబు కళాబృందం వారి చిన్నారులచే సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మహా గణపతిమ్%ా% మనసా స్మరామి అంటూ సాగే ఈ పాటతో మొదలై ఓ రాములమ్మ రాము లమ్మ, తకిట తధిమి తకిట తధిమి తందానా,హే కళ్ళజోడు కాలేజీ పాప జూడు, రాను రానంటూనే సిన్నదో సిన్నదో.. తదితర పాటలకు నృత్య ప్రదర్శ నలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు రాజేష్, పరిపాలన అధికారి సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గంగా కామాక్షి అమ్మవారి జాతర



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి.కొత్తకోట నగర పంచాయతీలోని జనుపవీధి కి చెందిన సాధు చెట్టి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా గంగా కామాక్షి అమ్మవారి జాతర జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఏడాది జరిగే గంగా కామాక్షి జాతర ను పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా పలువురి విచిత్ర వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కుబడులు ఉన్నవారు మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం రాత్రి గెరిగ మహోత్సవంను బి. కొత్తకోట పట్టణంలో వైభవంగా జరుపుకున్నారు.

# రెడ్డిపల్లి విద్యార్థి అదృశ్యం ఆందోళనలో కుటుంబ సభ్యులు



కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని ఎగువరామాపురం గ్రామపంచాయతీ రెడ్డి పల్లె గ్రామానికి చెందిన కిన్నెర ప్రణీత్ కుమార్ 15 వయసు (కన్నా) పదవ తరగతి చదువుతున్న విద్యార్థి ఈనెల 17వ తేదీన ప్రత్యేక క్లాసులు నిమిత్తమై తన స్వగ్రామమైన రెడ్డిపల్లి నుండి శంఖవరం హై స్కూల్ కు వెళ్లిన విద్యార్థి తిరిగి ఇంటికి రాక పోవడంతో తల్లిదండ్రులు ఆందోళనతో పాఠశాల ఉపాధ్యాయులను విశారించగా తిరిగి ఇంటికి వెళ్లారని తెలిపారు. విద్యార్థి అదృశ్యం కావడంతో కుటుంబంలో తల్లిదండ్రులు బంధువులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. పలుచోట్ల తిరిగి విశారించి నప్పటికి ఆశూకి తెలియ లేదని వారి కుటుంబ సభ్యులతో పాటు బందువులు పలు గ్రామాలలో విశారిస్తున్నప్పటికీ కుమారుని జాడ కనిపించలేదని అవేదన చెందుతున్నారు. ఈ పోటోలోని అబ్బాయి సమాచారంను వెంటనే, మా పోన్ నంబర్లు. 8897938941ఏ 8228490507కు సమాచారం ఇవ్వగలరని కోరుచున్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



గోపవరం మేజర్ న్యూస్: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని రాచాయపేటలో వెలుగు చూసింది స్థానికులు తెలిపిన వివరాల మేరకు రాచాయపేట లోని సచివాలయం సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది వుండటాన్ని గమనించిన స్థానికులు బద్వేలు రూరల్ పోలీసులకు సమాచార మిచ్చారు. సమాచారమందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గుర్తు తెలియని వ్యక్తి మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్ట్ మార్టం నిమిత్తం బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి



బి.కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట మండలంలో కరెంట్ షాక్ తో డిష్ మెకానిక్ రామకృష్ణ మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు... పెద్దతిప్ప సముద్రం మండలం కాయలవాండ్లపల్లికి చెందిన డిష్ మెకానిక్ రామకృష్ణ (40) ఆదివారం ఉదయం బి. కొత్తకోట మండలం ఓబిరెడ్డిగారిపల్లి లో డిష్ వైర్లు మరమ్మతుల పనులు చేస్తూ విద్యుత్ షాక్ కు గురయ్యాడు. గమనించిన స్థానికులు హుటాహుటిన బి. కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే రామకృష్ణ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. కాయలవాండ్లపల్లిలో విషాదఛాయలు అలుము కున్నాయి. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: సంస్కృతి సాంప్రదాయాల సమాహారం శిల్పారామం పులివెందుల లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా తేది ఆదివారం సాయంత్రం 5.50గంటల గంటల నుండి రాత్రి 8.00గంటల వరకు స్థానిక విజయవాడ ఎక్సలెంట్ ఇన్స్టిట్యూట్ వారి నాగార్జున (ఈ.ఎం) స్కూల్, పులివెందుల డ్యాన్స్ మాస్టర్ చిట్టి ఆధ్వర్యంలో వారి చిన్నారులచే సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గణనాయకాయ గణదైవతాయ గనదక్షాయ ధీమహీ అంటూ సాగే ఈ పాటతో మొదలై వేయి నామాలవాడ, పులమ్మే పిల్లా పులమ్మే పిల్లా, ఆ కుర్చీని మడత .. తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు చిట్టి, పరిపాలన అధికారి సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మునగాకుతో ఆరోగ్య ప్రయోజనాలు మెండు



మునగాకు తింటే ఎన్నో ఆరోగ్య ప్రయో జనాలున్నాయి. మధుమేహ వ్యాధి గ్రస్తు లకు కూడా మునగాకు ఎంతో మేలు చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. మునగాకులో విటమిన్ సి మెండుగా ఉంటుంది. అలాగే వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచు తాయి. సీజనల్ వ్యాధులను తగ్గిం చడంలో సహాయపడతాయి.

మునగాకుల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియ పనితీరును మెరుగుపరుస్తుంది. డయాబెటిక్స్ మునగాకు ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది. మునగాకులోని ఫైబర్ రక్తంలోని చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడుతుందని వైద్యులు చెబుతున్నారు. మునగాకులో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి చూపు సమస్యల్ని తగ్గిస్తుంది.

మునగాకులో ఉండే యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరుపై ప్రభావవంతంగా పనిచేస్తాయి. అలాగే కాలేయ పనితీరుకు, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని కొన్ని అధ్యయనాలు కూడా తెలిపాయి.– మునగాకు క్యాన్సర్ వ్యాధిని నయం చేయగలవని వైద్యులు చెబుతున్నారు.

# హార్మోన్ల అసమతుల్యతకు షుగర్‌తో చెక్



మహిళల ఆరోగ్యంపై చక్కెర తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరి స్తున్నారు. రోజూ స్వీట్స్ ఎక్కువగా తిన్నా.. కాఫీ, టీలు ఎక్కువసార్లు తాగినా..అవి హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తాయని వైద్యులు చెబుతున్నారు. మోతాదుకు మించి షుగర్‌ని తీసుకోవడం వల్ల మెదడు పనితీరులో మార్పులు సంభవిస్తాయి. దీంతో మానసిక ఆరోగ్యం మెరుగ్గా ఉండదు. అధిక ఒత్తిడికి, ఆందోళనలకు గురవుతారు. వెంటవెంటనే వారి మూడ్ మారి పోతుంటుంది. మరి హార్మోన్ల సమతుల్యతకు ఏం చేయాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందామా..!

షుగర్‌ని ఎక్కువగా తీసుకుంటే.. రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి.. హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తుంది. పిరియడ్స్‌పై కూడా ఈ ప్రభావం పడుతుంది. హార్మోన్ల అసమతుల్యత వల్ల రుతుక్రమం సరిగ్గా ఉండదు. ఒక్కోసారి పిరియడ్స్ ఆలస్యమవు తాయి.

పిరియడ్స్ క్రమం తప్పడం వల్ల.. అధిక బరువు పెరుగుతారు. పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి.

షుగర్‌కి బదులుగా బెల్లం, డేట్స్, కోకోనట్ షుగర్‌ని వాడితే మహిళల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని వైద్యులు సూచిస్తు న్నారు.

పీరియడ్స్ సమయంలో మహిళలు చిరుకుగా ఉంటారు. ఆ సమయంలో ఆరుబయట కాసేపు నడిస్తే.. చిరాకు, కోపాలకు దూరంగా ఉంటారని వైద్యులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేస్తే ఆరోగ్యానికి మంచిది. షుగర్ తక్కువగా ఉన్న పదార్థాలని తీసుకోవాలి. ఒకవేళ మీరు స్వీట్ తినాలను కుంటే.. అప్పుడప్పుడూ బ్రెడ్‌ని తినొచ్చు.

# దానిమ్మ గింజలు తింటే.. బరువు తగ్గుతారా?

దానిమ్మ గింజలు తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలుం టాయని వైద్యులు చెబుతున్నారు. వీటిల్లో మినరల్స్, విటమిన్స్, యాంటీఆక్సిడెంట్స్ ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ముఖ్యంగా అధిక బరువుతో బాధపడేవారు దానిమ్మ గింజలు తింటే.. బరువు తగ్గే అవకాశం ఉందని వైద్యులు సలహా ఇస్తున్నారు.

దాన్నిమ్మలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ప్రతిరోజూ ఉదయం టిఫిన్ తిన్న తర్వాత నాలుగు టేబుల్ స్పూన్ల దానిమ్మ గింజల్ని తింటే క్రమంగా బరువు తగ్గే అవకాశం ఉందని వైద్యులు సలహా ఇస్తున్నారు.

దానిమ్మ జుట్టు పెరుగుదలకు ఎంతో సహాయ పడుతుంది. జ్ఞాపకశక్తిని పెంచుతుందని వైద్యులు చెబుతున్నారు.



సూర్య
www.SURYAA.com

20 సోమవారం, మే 2024

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### కడప డిఎస్పీ ఎం.డి. షరీఫ్



కడప క్రైం, మేజర్‌న్యూస్ :నగరంలోని మౌలానా అజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీలో ని స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవీఎంలను భద్రపరిచిన నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో 'డ్రోన్ నో ఫ్లై జోన్'గా ప్రకటిస్తున్నట్లు కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డి.ఎస్పీ షరీఫ్ హెచ్చరించారు. ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని, ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు ఈవీఎంలు భద్రపరిచిన భవనం చుట్టు ప్రక్కల "నో డ్రోన్ ఫ్లై జోన్"గా ప్రకటించడం జరిగిందని కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్ తెలిపారు

## మట్టి తోలుతున్నట్లు రుజువు చేయగలరా!

### పదేపదే పేపర్ స్టేట్‌మెంట్ ఇవ్వడం తగదు
### ఏపిఎండిసి డైరెక్టర్ సల్మా



వేంపల్లె, మేజర్‌న్యూస్:వేంపల్లె మండలంలో అక్రమంగా ఎర్రమట్టి తోలుతున్నట్లు కూటమి నాయకులు తనపై అభియోగాలు మోపడం ఎంత వరకు సమంజసమని, మట్టి తోలుతున్నట్లు రుజువు చేయగలరా! అని ఏపిఎండిసి డైరెక్టర్ సల్మా ప్రశ్నించారు. ఆదివారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత శుక్రవారం కూటమి నాయకులైన విజయలక్ష్మి, సుష్మా, గాలి హరిప్రసాద్, రామచంద్రారెడ్డి, వీరభద్ర, ప్రసాద్ రెడ్డి తదితరులు స్థానిక డిప్యూటీ తహసీల్దార్ శివలక్ష్మీకి అక్రమంగా ఎర్రమట్టిని తోలుతున్నట్లు అభియోగ పత్రాన్ని సమర్పించారు. అయితే ఎలాంటి సంబంధం లేని తనపై ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు. తను అధికార పార్టీకి సంబంధించిన ఒక సామాన్య కార్యకర్త అని, పార్టీ హైకమాండ్ తన సేవలను గుర్తించి భూగర్భ గనుల శాఖకు సంబంధించి డైరెక్టర్ పదవి అప్పగించారన్నారు. ఎక్కడ ఎలాంటి అభియోగాలు లేకుండా ఒకవైపు పార్టీకి సేవలు అందిస్తూ, మరోవైపు ప్రజా సమస్యలను పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కొందరు తనపై కావాల్సిగా లేనిపోని నిందోపరణలు చేయడం, పదేపదే పేపర్ స్టేట్‌మెంట్లు ఇవ్వడం ఎంత వరకు తగదన్నారు. ఈ విషయంపై న్యాయపరమైన పరిష్కారానికి న్యాయస్థానానికి ఆశ్రయించక తప్పదని, తనపై నిందోపరణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## కిల్లా మసీదు ఇనాం భూములు వేలం వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వక్ఫ్ బోర్డు అధికారులు



చెన్నూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని చెన్నూరు కిల్లా మసీదు సంబంధించిన ఇనాం భూములు బహిరంగ వేలం వేయకుండా కడప వక్ఫ్‌బోర్డ్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.దీని కారణంగా వక్ఫ్‌బోర్డు భూములు అన్యాక్రాంతం అవుతాయన్న ఆందోళనలో చెన్నూరుకు చెందిన మైనార్టీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రతి ఏడాది కిల్లా మసీదుకు సంబంధించిన ఇనాం భూములను బహిరంగ వేలం ద్వారా కౌలు రైతులకు వోక్స్ బోర్డ్ అధికారులు ఇచ్చేవారు కానీ ఇప్పుడు అలా జరగడం లేదు. వక్ఫ్‌బోర్డ్ అధికారులు భూములను వేలం వేయకుండా తమకు ఇష్టం వచ్చినవారికి లాభం చేకూర్చే విధంగా భూములు కట్టబెడుతున్నారని మైనార్టీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దీని కారణంగా కిల్లా మసీదుకు రావలసిన ఆర్థిక ఆదాయము దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కిల్లా మసీదు అభివృద్ధికి వోక్స్ బోర్డ్ అధికారులు నిధులు కేటాయించకపోవడంతో మసీదు అభివృద్ధికి నోచుకోవడం లేదని తీవ్ర ఆవేదన మైనార్టీ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.కిల్లా మసీదు ఇనాం భూములపై న్యాయ విచారణ చేసి కడప వోక్స్బోర్డ్ అధికారులపై విచారణ జరిపి చెన్నూరు కిల్లా మసీదు భూములు అనుభవిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకొని వోక్స్ బోర్డ్ భూములను కాపాడాలని చెన్నూరుకు చెందిన మైనార్టీ సోదరులు మైనార్టీ ప్రజలు కోరుతున్నారు.

## పూర్వ విద్యార్థుల కలయిక మరపురానిది

### గతాన్ని నెమరు వేసుకున్న వైనం
### గురువులను పూజించిన శిష్యులు



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పూర్వ విద్యార్థుల కలయిక మరపురానివంటిదని, పాఠశాలలో ఒకే తరగతిలో చదివి, అనంతరం ఆ క్లాస్ విద్యార్థులు ఉన్నత చదువు చదివి వివిధ హోదాలలో పనిచేస్తున్నారు, కొంతమంది వివిధ దేశాలలో ఉన్నత కొలువులు అధిష్టించారు. తామంతా ఒకే పాఠశాలలో చదివి ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేస్తూ దేశ విదేశాలలో కొంతమంది, వివిధ రాష్ట్రాల్లో మరికొంతమంది ఉద్యోగాలు చేస్తున్నారు. ఎక్కడ పని చేసిన మనమంతా ఒక్కటేనని పూర్వ విద్యార్థులు ఆదివారం పులివెందులలోని సరస్వతి విద్యా మందిరం పాఠశాలకు చెందిన 1999-2000 విద్యా సంవత్సరం సంబంధించి పూర్వపు విద్యార్థులు ఆదివారం పులివెందులలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దాదాపు 24 సంవత్సరాల తర్వాత అంతా కలుసుకోవడం, కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం, గతంలో పాఠశాలలో జరిగిన అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అంతేకాక ఎవరెవరు ఎక్కడున్నారు, కుటుంబ సభ్యులను పరిచయం చేసుకుని ఆనందంలో మునిగిపోయారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా వేదిక పైకి వచ్చి తమ గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు పాఠశాల అభివృద్ధి కోసం తమ శక్తి మేర ఆర్థిక సహాయం అందించడం గమనార్హం. అనంతరం వారంతా కుటుంబ సభ్యులతో కలిసి విందులో పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోదులను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:పౌరగ్రంథాలయశాఖ ఆదేశాలమేరకు పట్టణంలోని బాల బాలికల గ్రంథాలయం ఆద్వర్యంలో వసంతపేటమున్సిపల్ హైస్కూల్ నందు. ఆదివారం నిర్వహించిన సమ్మర్ క్యాంపులో 18మంది విద్యార్థులు హాజరయ్యారు. ఉపాధ్యాయురాలు యస్. నిర్మలజ్యోతి విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల గురించి తెలియజేశారు. గాంధీ, నెహ్రూ, సర్వేపల్లి రాధాక్రిష్ణన్ గురించి వివరిస్తు సర్వేపల్లి ఆదర్శగుణాలు పెరిగి విద్యార్థి లోకానికి ఉపాధ్యాయలోకానికి ఆదర్శ ప్రయంగా నిలిచారన్నారు. అలాగే విద్యార్థులకు ఆయనను స్ఫూర్తిగా తీసకొని మంచి ప్రవర్తన, నడవడిక ఉందాలిగా మలచుకోవాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు, ఖోఖో, జిరాఫీ చెస్, క్యారం బోర్డు ఆటలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బి. శ్రీనివాసులారెడ్డి, గ్రంథాలయరికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్, రెహ్మాన్ ఖాన్, సారమ్మలు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినము



మైదుకూరు మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం సందర్భంగా ఐసిటిఎస్ ఆధ్వర్యంలో 4 రోడ్లు కూడలి వద్ద నిశ్శబ్ద ర్యాలీ నిర్వహించారు. హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌తో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి పట్ల ప్రేమ సంఘీభావం తెలియజేశారు. చనిపోయిన కుటుంబ సభ్యుల బాధను నయం చేద్దాం " అనే నినాదంతో క్యాండిల్ వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యకార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ యం.వి. ప్రసాద్, క్లినిక్ ఇన్‌స్పెక్టర్ దర్బార్, అమీర్, సిబ్బంది రామసుబ్బయ్య, సుజాత, రామలక్ష్మమ్మ, మాబూజాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాలిన చినుకు.. పట్టిన కునుకు

### నైరుతి రుతుపవనాలపైనే ఆశలు.. అరక పట్టనున్న రైతన్న



వీరబల్లి మేజర్‌న్యూస్: చినుకు రాలింది అన్నదాత కంట కునుకు పట్టింది. నైరుతి రుతుపవనాలు ముందస్తుం కతో రైతులు అరకపట్టేందుకు సన్నద్ధమయ్యారు. దాదాపు రెండు నెలల పాటు ఎండ తీవ్రతకు అలమటించిన రైతులకు రుతు పవనాలు కాస్త ఊరట నిస్తున్నాయి. రెండు రోజులుగా అక్కడక్కడ వర్షాలు కురవడంతో వాతావరణం కూడా చల్లబడింది. వేసవి నుంచి ఉపశమనం లభించడంతో రైతులు సేద్యల వైపు దృష్టి సారించారు. ముఖ్యంగా వేసవి దుక్కులపై రైతులు సమాలోచనలు సాగిస్తున్నారు. ఏడాది పొడవునా వివిధ రకాలు పంటలు సాగు చేసుకోవడానికి ఈ వేసవి దిక్కులు ఎంతో ఉపకరిస్తాయి. ఖరీఫ్ సీజన్ కూడా సమీపిస్తుండడంతో రైతులు కూడా హుషార వుతున్నారు. సాధారణంగా ప్రతి ఏటా జూన్ నెలలో రుతుపవనాలు రావడం సహజం ఈ సారి మే నెల చివరి వారంలో ఋతుపవనాల ప్రభావం వల్ల చినుకులు రావడం అన్నదాతలు అదృష్టంగా భావిస్తున్నారు. ఈ దపా ఎలినో గడువు ముగియడంతో మంచి వర్షాలు వస్తాయని అధికారులు ముందస్తు కబురు అందించారు. ఈ క్రమంలో ఖరీఫ్ సీజన్ లోకి అడిగిడుతున్న అన్నదాతకు ప్రభుత్వం కూడా ఖరీఫ్ ప్రణాళిక సిద్ధం చేసింది. బహుశా 50శాతం రాయితీపై విత్తనాలను అందించేందుకు అధికారయంత్రాంగం శ్రీకారం చుట్టింది. గతంలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వేరుశెనగ ప్రధాన పంటగా వేసేవారు. అయితే వేరుశనగ సాగుకు ఖర్చు విపరీతంగా రావడంతో సాగు విస్తీర్ణం కూడా పూర్తిగా తగ్గినట్లు రైతులు చెబుతున్నారు. ఈ పరిణామ క్రమంలో రాజంపేట నియోజకవర్గంపరిధిలో కేవలం 10 శాతం మంది రైతులు మాత్రమే వేరుశెనగ సాగు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. వేరుశనగ స్థానంలో వివిధ రకాల పంటలను సాగు చేసేందుకు రైతులు మక్కువ చూపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ప్రస్తుతము వేసవి ప్రారంభించేందుకు రైతులు నరంజమా సిద్ధం చేసుకున్నారు. జూన్ నెలలో పదును వర్షాలు వస్తే వివిధ రకాల పంటలు సాగు చేసేందుకు అవకాశం ఉంది. ఏడాది ఖరీఫ్ లో అడుగుడితన్న రైతన్నకు పకృతి అన్ని విధాల సహకరించాలని ఆశిద్దాం.

## రాజంపేటలో కిడ్నాప్ కలకలం

మొదటిపేజీ తరువాయి

ఈమె కోసం రెక్కీ నిర్వహించి ఆదివారం ఉదయం కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేయడం కళకళంగా మారింది. అయితే ఎవరు కిడ్నాప్ చేశారో తెలియని పరిస్థితుల్లో చుట్టూ పక్కల వారు 100 కు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి విచారించి, ప్రస్తుతం కిడ్నాప్ అయినా మహిళా కోసం గాలిస్తున్నారు.

**అత్తింటి వారి పైనే అనుమానాలు..**

తమ అత్తింటి వారి పైనే తమకు అనుమానాలు ఉన్నాయని, కువైట్ లో తనతో గొడవపడి ఇండియాకి వచ్చి తమపై గృహహింస కేసు పెట్టారని, ప్రస్తుతం ఆ కేసు నడుస్తున్న, తన తల్లిపై దాడులు కూడా చేశారని, తన తల్లి పేరుతో ఉన్న మాధవరంలో ఉన్న ఆరు సెంట్లు, కడపలో ఉన్న నాలుగు సెంట్లు స్థలం కాజేసేందుకు, అలాగే తనను ఇండియా రప్పించి ఇబ్బందులు పాలు చేసేందుకు ఇలా తన తల్లిని కిడ్నాప్ చేశారని, కావున పోలీసులు దయవుంచి మా తల్లిని కాపాడి న్యాయం చేయాలని కిడ్నాప్ అయినా వృద్ధురాలు కొడుకు శ్రీనివాసులు రెడ్డి పోలీసులను వేడుకున్నారు. తమను ఇబ్బందులు పాలు చేసేందుకు తమ అత్తింటి వారితో పాటు ఒక నాయకుని పాత్ర కూడా ఉందని, ఆయన ఆధ్వర్యంలోనే మాపై ఇటువంటి దాడులు కొనసాగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియా వస్తె మమల్ని లేకుండా చేస్తామని, చంపుతామని అనేక మార్లు కువైట్‌కు ఫోన్ చేసి బెదిరించారని, మా కుటుంబానికి మా అత్తింటి వారితో తప్ప ఎవరితో గొడవలు లేవని, కావున పోలీసులు దర్యాప్తు చేసి న్యాయం చెయ్యాలని శ్రీనివాసుల రెడ్డి కోరారు.

## అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వత్తుల ర్యాలీ



బద్వేలు మేజర్ న్యూస్: అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వత్తుల స్మారక దినం పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు నిశ్శబ్ద ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ తో చనిపోయిన వారిని గుర్తు చేసుకుంటూ వారి పట్ల ప్రేమను వ్యక్తం చేస్తూ,వారి కుటుంబ సభ్యుల బాధలు దూరం చేసేలా వారికి సంఘీభావం తెలుపుదామన్నారు. ఈకార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి.మురళి కృష్ణ అట్లూరు,హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య,హెల్త్ హెల్త్ సూపర్వైజర్ వి. శివ రామి రెడ్డి ఐ.సి.టి.ఎస్ కౌన్సిలర్ శ్రీనివాసులు, స్వచ్ఛంద ఆరోగ్య కార్యకర్తలు ఏ.ఎన్.యం లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ లేని సమాజాన్ని నిర్మిద్దాం

**ఎయిడ్స్ వ్యాధితో జీవిస్తున్న ప్రజలకు సాయం చేద్దాం**

**జిల్లా కుష్టు, ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ శైలజ**



రాయచోటి, మేజర్ న్యూస్‌బీ ఎయిడ్స్ లేని సమాజాన్ని నిర్మిద్దామని, ఎయిడ్స్ వ్యాధితో జీవిస్తున్న ప్రజలకు సాయం చేసిన వారిని గుర్తిద్దామని, అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే సందర్భంగా జిల్లా కుష్టు, ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ శైలజ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం రాయచోటి లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డైట్ కళాశాల వరకు "ప్రేమ మరియు సంఘీభావం తో మనందరం గుర్తుంచుకుందాం, మనందరం నయం చేసుకుందాం" అనే థీమ్ తో దీపపు వెలుగుల్లో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరము మే నెల మూడవ ఆదివారాన్ని అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. హెచ్ఐవి లేదా ఎయిడ్స్ వ్యాధితో ఎంతోమంది ప్రాణాలు మరియు జీవితాలను కోల్పోయారని, వారి జ్ఞాపకార్థం కోసం, హెచ్ఐవి తో జీవిస్తున్న ప్రజలకు సహాయం చేయడానికి తమ జీవితాలను అంకితం చేసిన వారి సేవలను గుర్తించడం కోసం మరియు సమాజంలో హెచ్ఐవి లేదా ఎయిడ్స్ వ్యాధి వల్ల వచ్చే కలిగే సామాజిక ఆర్థిక నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హెచ్ఐవి లేదా ఎయిడ్స్ వ్యాధి తో ఏ ఆర్ టి కేంద్రం నందు గత 20 సంవత్సరాలలో సుమారుగా 1లక్ష 40వేల మంది మరణించడం జరిగిందని, ప్రస్తుతం సుమారు 2 లక్షల 22 వేల 300 మంది మందులు వాడుతూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవిస్తున్నారన్నారు. వీరికి అన్ని రకాల వైద్య చికిత్స, మరియు ఉచిత ఔషధాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా కల్పించడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూపిహెచ్ సి వైద్యాధికారులు, క్షయ వ్యాధి నివారణ విభాగపు సూపెర్వాజర్‌లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర

కొండాపురం మేజర్ న్యూస్ : మండలంలోని కె. సుగుమంచి పల్లెలో ఆదివారం పెద్దమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా జరిగింది. పెద్దమ్మ తల్లికి మొక్కితే కోరిన కోర్కెలు తీరతాయని ప్రజల విశ్వాసం. జాతర సందర్భంగా గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామల నుంచి పెద్దఎత్తున జనం తరలివచ్చి మొక్కులు తీర్చుకొన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ పెద్దలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ప్రతి సంవత్సరం మే మూడో ఆదివారం అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది హె చ్. ఐ వి /ఎయిడ్స్ తో చనిపోయిన వారిని గుర్తు చేసుకొంటూ వారి పట్ల ప్రేమ సంఘీభావం తెలియజేశారు. చనిపోయిన కుటుంబ సభ్యుల బాధను నయం చేద్దాం " అనే నినాదంతో మండలం లోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.జి.హనీఫ్ బాబ ఆధ్వర్యంలో నినాదం చేశారు..హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధితో మృతి చెందిన వారికి ఆత్మశాంతి కలగాలని కోరుతూ వాసవి సర్కిల్ నందు క్యాండిల్ వెలిగించి నివాళులు అర్పించారు.ఈ కార్య కార్యక్రమం లో డీ.పీ.యం.ఓ శ్రీను, సీహెచ్ఓ క్రిష్ణమ్మ, సూపర్ వైజర్స్ బి.ఏ.వర ప్రసాద్, చంద్ర కళ, అప్తాల్మిక్ ఆఫీసర్ తేజ టీ.బీ సూపర్ వైజర్ హూసేన్ బాష హెల్త్ అసిస్టెంట్ లు లక్ష్మి నారాయణ సుబ్బయ్య చంద్ర ఆరోగ్య కార్యకర్తలు అరుణ దీప్తి ఆశా కార్యకర్త లు కరుణ అనూరాధ విజయ ప్రసన్న వరలక్ష్మి బాగ్యమ్మ జ్యోతి శ్రీదేవి చెంచమ్మ సాలమ్మ పుష్ప లత విజయ రహమాతున్నిసా వాసి ఖాజాబీ, తదితరులు పాల్గొన్నారు.

## మానవతా మూర్తి వేణు చిరస్మరణీయుడు

**వికలాంగులు నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి**



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: మంచితనం మూర్తీభవించిన వ్యక్తిత్వం, తను సంపాదించినదానిలో, కొంతభాగం పేదలకు పంచే గుణంఉన్న వ్యక్తిగా, స్నేహశీలిగా, పరోపకారిగా అందరి మన్ననలు అందుకున్న అంకాలమ్మ గూడూరు ఆవులవేణుగోపాల్ రెడ్డి చిరస్మరణీయుడని, అలాగే సామ్యవాదభావాలు గల ఆయన తండ్రి, ముదిగుబ్బ మండలం కొడవండ్లపల్లె గ్రామానికి చెందిన ఆవుల చింతల్ రెడ్డి, ఆరుదశాబ్దాలక్రితం అప్రాంతంలో పేదలను పట్టి పీడిస్తున్న భూస్వాములు, సామ్రాజ్యవాదశక్తులతో ఒంటరిగా పోరాడి, పీడిత నిరుపేదల పక్షాన నిలిచి, వారి తరపున న్యాయ పోరాటం చేసి, చివరికి దొరిగిల్లు ప్రాంతానికి చెందిన భూస్వాముల చేతిలో హతమైనప్పటికీ, నేటికీ చింతల్ రెడ్డి చరిత్ర, అప్రాంతంలో హరికథ, బుర్ర కథల రూపంలో చెప్పుకుంటారని, తండ్రి బాటలో పయనించిన, వేణు గోపాల్ రెడ్డి పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించేవారని, ఆయన కుటుంబ సభ్యులు, వేణు స్మారకార్థం అభాగ్యులైన దివ్యాంగులకు నిత్యవసరాలు అందజేయడం హర్షణీయమని, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు ఆవుల వేణుగోపాల్ రెడ్డి తృతీయ వర్ధంతిని పురస్కరించుకొని, స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక సంస్మరణ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు, వేణు చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం 25 మంది దివ్యాంగుల కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులు వితరణగా అందించారు. కార్యక్రమం లో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకట సుబ్బయ్య, కామసముద్రం చంద్రఓబులరెడ్డి, సునీల్, ఆర్కే ఫోటోస్టూడియో యజమాని రాము, వేణు కుటుంబసభ్యులు ఆవులరాధిక, రాజ్యలక్ష్మి, శ్వేత, హాసిని పాల్గొన్నారు.

## కమనీయం శ్రీసత్యనారాయణ స్వామి వారి కళ్యాణం



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె మండలం,చిప్పిలి గ్రామం,చిట్టి అన్నవరంలో వెలసిన శ్రీత్రిమూర్త్యాత్మక అనంత లక్ష్మీ సమేత శ్రీసత్యనారాయణ స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవం ఆదివారం ఉదయం 11.20 - 11.45 గంటల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త మునిగోటి శ్రీనివాస శర్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా ఆదివారం ఉదయం 8 గంటలకు విష్ణు పంచాయతన దేవుళ్లకు, అమ్మవారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, నూతన వస్త్రధారణ, ఉదయం 9 గంటలకు స్వామి వారి కల్యాణం సందర్భంగా కలశ స్థాపన, నవగ్రహ ఆరాధన, ఉదయం 10.00 గంటలకు మహా గణపతి హోమం, పూర్ణాహుతి కార్యక్రమం, అనంతరం కళ్యాణ సభా మంటపం నందు ఉదయం 11.20 - 11.45 గంటల మధ్యన స్వామి వారి కళ్యాణో త్సవము అనేక మంది భక్తుల సమక్షంలో ఘనంగా జరిగినట్లు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగం, తదనంతరం భోజనవసతి ఏర్పాటుతో భక్తాదులు భక్తిప్రవత్తులతో పాల్గొన్నట్లు ఆలయ ధర్మకర్త మునిగోటి శ్రీనివాసశర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు స్వామి వారి కృపాకరుణ కటాక్ష వీక్షణాలు పుష్కలంగా ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని మనసారా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి అధ్యక్షుడు కంచేపల్లి అమరనాథ్, ఆలయ ప్రధాన కార్యదర్శి వైద్యం రామకృష్ణ శర్మ,కోశాధికారి విరూపాక్షం దివాకర్, ధర్మకర్తల మండలి సభ్యులు మహేశ్వరుల శివశంకర్, మునిగోటి శ్రీనివాస శర్మ, ఎం.ఆర్.ఎన్.పీ.కుమార్, అక్షింతల కుమారస్వామి, ఆలూరు గౌరీ శంకర్, ఆలయ వ్యవస్థాపకులు వై.ఎస్.ప్రకాశరావు, నెమలి వెంకట రమణ రావు,గొల్లాపిన్ని కృష్ణమూర్తి, సభ్యులు వి.నరసింహాచార్యులు, ధర్మాధిపతి నాగభూషణరావు, అన్నసాగరం రవీ, వీ.కే.చంద్రశేఖర్, అప్పలభట్ల ఆదినారాయణ శాస్త్రి కాటేపల్లి భాస్కరరావు, కొటికే సుదర్శన రావు, పురోహితం సాయినాథ చక్రవర్తి పాల్గొన్నారు.

## వైయస్ భాస్కర్ రెడ్డిని కలిసిన పులివెందుల వైసీపీ నాయకులు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: హైదరాబాదులో నివాసముంటున్న వైయస్సార్సీపి నియోజకవర్గ ఇన్చార్జి వైఎస్ భాస్కర్ రెడ్డిని పులివెందుల వైయస్సార్సీపి నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ భాస్కర్ రెడ్డిని వారు ఆప్యాయంగా పలకరిస్తూ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ వైయస్సార్సీపికి అండగా ఉంటూ.. పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు సూర్యనారాయణ, కోళ్ల భాస్కర్, టెంకాయల రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తన కాయలు సరఫరా చేయండి

ములకలచెరువు ,మేజర్ న్యూస్, మే 19: తంబళ్లపల్లె మండలం లో వారం రోజుల క్రితమే భారీ వర్షాలు కురవడంతో రైతులు ఖరీఫ్ వేరుశనగ పంట సాగుకు సమాయత్తమవుతున్నారు. జిల్లా వ్యవసాయ అధికారులు యుద్ధ ప్రాతిపదికన స్పందించి మండలంలో రైతులకు వేరుశనగ, కంది, జొన్న విత్తనాలతో పాటు జీలుగ, పిల్లి పెసర, జలుబు విత్తనాలు పంపిణీ చేయాలని కోరుతున్నారు. మండలంలోని కోసువారిపల్లి, బాలి రెడ్డి గారి పల్లె, గుండ్లపల్లి, కన్నెమడుగు, రేణిమాకులపల్లి, కోటకొండ, గోపి దిన్నె, కొటాల, ఆర్ ఎన్ తాండ, తంబళ్లపల్లె, ఎద్దుల వారి పల్లె పంచాయతీలలో రైతులు ఖరీఫ్ వేరుశనగ సాగు కోసం దుక్కిలు ఉన్నటంలో నిమగ్నం అవుతున్నారు. వ్యవసాయ అధికారులు ముందస్తుగా వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేస్తే విత్తనాలు సిద్ధం చేసుకోవడానికి సులువుతుందని కోరుతున్నారు.

# శ్రామికుల ఐక్యతను పెంచిన కమ్యూనిస్టు సుందరయ్య

## సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్




కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: సిపిఎం ఆవిర్భావ నిర్మాత తొలి పార్లమెంటు ప్రతిపక్ష నాయకులు ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కడప పాత బస్టాండ్ సిపిఎం జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ ఏ.రామ్మోహన్ అధ్యక్షతన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో దేశంలోని 420 రాచరిక సంస్థానాల రద్దు కోసం భూమి కోసం భుక్తి కోసం మానవ విముక్తి కోసం ఉద్యమాలు నడిపిన కామ్రేడ్ సుందరయ్య, భారత దేశంలో స్వాతంత్ర అనంతరం భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం కృషి చేసిన, కమ్యూనిస్టు ఉద్యమ పార్లమెంటరీ మొదటి ప్రతిపక్ష నాయకుడిగా, సిపిఎం ఆవిర్భావ తొలి ప్రధాన కార్యదర్శిగా, దేశంలోని శ్రామిక ప్రజల మధ్య అనైక్యతను, ఘర్షణను తొలగించి, ఐక్యతను పెంచి, కార్మిక రాజ్యం కోసం, సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం కోసం, దేశంలో బలమైన కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యకు నేడు దేశవ్యాప్తంగా నివాళులు అర్పిస్తున్నామని ఆయన వారిని కొనియాడారు. నేడు దేశంలో నిలబడిన రాజకీయ పరిస్థితుల గురించి మాట్లాడుతూ.. రాజకీయాలు ప్రజాసేవకు కేంద్రంగా ఉండాలని, నేటి పాలకులు వ్యాపారంగా మార్చుకుంటున్నారని ఆయన ఎద్దేవ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవినీతి ఊబిలో కూరుకు పోతున్నాయని, కంచే చేను మేచిన సందర్భంగా నేటి పరిస్థితులు ఏర్పడినట్లు గుర్తు చేశారు. నరేంద్ర మోడీ, బిజెపి ప్రభుత్వం ఓట్ల కోసం, అధికారం కోసం, దేశంలో మత ఉద్రిక్తతలు ప్రేరేపిస్తున్నారని "విశాలాంధ్రలో ప్రజారాజ్యం" అనే పుస్తకం రాసి రాష్ట్రంలోని మేధావర్గానంతా ఆలోచింపజేసిన విజ్ఞాన ప్రదాత సుందరయ్య. నేడు దేశంలోని, రాష్ట్రంలోని ప్రగతిశీల భావాలు కలిగిఉన్నప్రజాస్వామ్యకవాదులందరూ ఏకమై భారత రాజ్యాంగాన్ని , భారత లౌకిక వ్యవస్థను, ఫెడరల్ వ్యవస్థను, వ్యక్తి స్వేచ్ఛను, రాజ్యాంగ సంస్థలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు 18వ సార్వత్రిక ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో, బిజెపి, వైసిపి ప్రభుత్వా లు తొలగిపోయి దేశంలో "ఇండియా వేదిక" రాబోతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మనోహర్ , జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి, లక్ష్మీదేవి, సిపిఎం సీనియర్ నాయకులు పాపిరెడ్డి, కడప నగర కమిటీ సభ్యులు సుబ్బయ్య, రాజేంద్ర, సిపిఎం ప్రజాసంఘాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో జరుగుతున్న మారణ హెూమాన్ని ఖండించండి

## విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: దండకారణ్యంలో జరుగుతున్న మారణ హెూమాన్ని ప్రజాస్వామిక వాదులు పార్టీలు ఖండించాలని ఆదివాసి సమాజాన్ని కాపాడాలని విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి కోరారు. ఆదివారం స్థానిక ఎన్జీవో హెూంలో దండకారణ్యంలో జరుగుతున్న కగార్ ఆపరేషన్లు నిలిపివేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశంలోని అడవుల్లో నిక్షిప్తమైన ఖనీజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా కట్టబెట్టడానికి హిందూ ఫాసిస్టు పెట్టుబడిదారుల అనుకూల ప్రభుత్వం ప్రయత్నిస్తుంద అన్నారు. అందులో భాగంగానే అడవుల్లో ఉన్న ఆదివాసులను తరిమి వేయడానికి చేపట్టిన ఆపరేషన్ కగార్ అని పేర్కొన్నారు. ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటి వరకు జరిగిన బూటకపు ఎన్కౌంటర్ లు దాదాపు 115 మందిని గిరిజనులు చంపడం జరిగిందని అన్నారు. అందులో మావోయిస్టులు ఎందరో అమాయపుకు గిరిజనులు ఎందరో తెలియదన్నారు.చివరకు పసిపిల్లలను వృద్ధులను కూడా చంపి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసులు రక్షించవలసిన ఈ ప్రభుత్వమే డ్రోన్లు మరియు హెలికాప్టర్ల ద్వారా కాల్పులు జరుపుతూ అడవుల్లో యుద్ధ వాతావరణం సృష్టిస్తున్నదన్నారు. ఆదివాసి సమాజం బయోత్పాతానికి గురై తమ జీవితం దుర్భరంగా తయారైందని ఆవేదన చెందుతున్నారు. భారత ప్రజల మీద నేరుగా సైన్యం కాల్పులు జరపడం దుర్మార్గమన్నారు .ఇది శత్రుదేశం కాదని ఇది యుద్ధం కాదని కనీస అవగాహన పాలకులకు లేదన్నారు. పాలస్తీనా మీద ఇజ్రాయిల్ సాగిస్తున్న దురాగతానికి ఏమాత్రం తీసిపోని విధంగా దండకారణంలో భారత సైనిక బలగాలు దుర్మార్గంగా విరుచుకుపడుతున్నాయన్నారు. దేశ సంపదను పర్యావరణాన్ని సంస్కృతిని తమ ప్రాణాలను పణంగా పెట్టి కాపాడుతున్న ఆదివాసుల పోరాటానికి భారత పౌర సమాజం మొత్తం అండగా నిలబడాలి అన్నారు. దండకారన్యంలో జరుగుతున్న హింసకాండను నిలిపివేసేలా భారత ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేలా ప్రజాస్వామిక ఉద్యమం నిర్మాణం కావాలన్నారు. ఈ హింసకండను ఖండిస్తూ భారత రాష్ట్రపతికి లేఖలు రాయాలన్నారు ఈ సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు ,జిల్లా అధ్యక్షుడు సురేష్ బాబు, పి కే ఎస్ నాయకుడు శ్రీను, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇంచార్జ్ నజీర్,సీపీఐ నాయకుడు సుబ్బరాయుడు, బి ఎస్ పి జయరాం, ఆర్ వి ఎస్ సరిత, సి ఎం ఎస్ పద్మ, న్యాయవాది దాదా,జహంగీర్, మాల మహానాడు మురళి, కవి రచయిత మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు

# పుచ్చలపల్లి సుందరయ్య గారి 39 వ వర్ధంతి



మైదుకూరు, మేజర్‌న్యూస్ : పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంది సందర్భంగా ఈరోజు మైదుకూరు లోని సుందరయ్య నగర్ నందు ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు జీ.శివకుమార్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య (1913 బి1985) ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు స్వతంత్ర సమరయోధుడు కమ్యూనిస్టు గాంధీగా పేరుందిన సుందరయ్య తెలుగు నాటకమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కుల వ్యవస్థను నిరసించిన ఇతను అసలు పేరు పుచ్చలపల్లి సుందరయ్య రామిరెడ్డి లోని రెడ్డి అనే కుల సూచికను తొలగించుకున్నాడు సహచరులు ఇతను " కామ్రేడ్ పి. ఎస్" అని పిలిచేవారు ఇతను నిరాడంబరాలతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. సుందరయ్య భార్య కూడా సిపిఐ ఎం లోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం దాని పాఠాలు విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు నివేదికలు రాశాడు. పార్లమెంట్ సభ్యునిగా సుదీర్ఘకాలం పనిచేశాడు. ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్లేవాడు అని కొనియాడడం జరిగింది ఈ సమావేశానికి కాలనీ కమిటీ సభ్యులు గురయ్యా, పోలయ్య. రాజా, వాసు, రాయప్ప, సుధాకర్, లక్ష్మీదేవి ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి





బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ : పేద ప్రజల మార్గదర్శి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆధునిక రాజకీయాలలో విలువలు పాటించేవారు చాలా తక్కువ మందిలో సుందరయ్య రాజకీయాలలో అరుదుగా ఉంటారని, భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ మండల సీనియర్ నాయకులు గండి గురయ్యా అన్నారు. ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా వైవిఆర్ కాలనీలో సుందరయ్య వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా వైవిఆర్ కాలనీ నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల సీనియర్ నాయకులు గండి గురయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు గాంధీగా పేరుందించిన సుందరయ్య తెలుగు నాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు కుల వ్యవస్థను నిరసించిన ఆయన అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి తన పేరులోనే రెడ్డి అనే కుల సూచికను తొలగించుకున్నారు. సహచరులు ఇతను కామ్రేడ్ పిఎస్ అని పిలిచేవారు ఆయన నిరాడంబర ఆదర్శ జీవితం గడిపారు. స్వాతంత్ర్య సమరంలో అనేక ఉద్యమాలలో ఆయన పాల్గొన్నారు .పార్లమెంట్ సభ్యునిగా సుదీర్ఘకాలం పని చేశారు .ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్లేవారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు సునీల్, అజయ్, నరసిం హులు పార్టీ సభ్యులు రాజశేఖర్, గురయ్యా, పవన్ కుమార్, సుబ్బమ్మ ,ఓవులమ్మ, వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి, గంగాదేవి, నరసమ్మ, గురక్క, అరుణ, కుమారి, వెంకటసుబ్బమ్మ, పాల్గొన్నారు.

# వేడుకగా వెల్లాలలో ధ్వజారోహణం

## ప్రారంభమైన శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి బ్రహ్మోత్సవాలు





రాజుపాళెం,మేజర్‌న్యూస్: వెల్లాల శ్రీచెన్నకేశవ సంజీవరాయస్వామి బ్రహ్మోత్సవాలను గరుడ ధ్వజపటం ఎగురవేసి ధ్వజా రోహణ కార్యక్రమం ఆదివారం రాత్రి నిర్వహించారు ఉదయం ఉత్స వాంగ స్నాపనం సాయంత్రం అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించారు ఆల యంలో ముందుగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ సంజీవరాయస్వామి కొత్త వస్త్రంపై చిత్రీకరించిన గరుడ పటం ఉత్సవమూర్తుల ఎదుట కలశాలు ఉంచి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ధ్వజ స్తంభం చుట్టూ ధర్భలు ఉంచి సంప్రదాయ బద్ధంగా బ్రహ్మోత్సవాల ప్రారంభ పద్ధతిలో గరుడ పటాన్ని ఎగరవేశారు ధ్వజస్తంభంపై ఎగరే గరుడ పతాకమే అష్టదిక్పాలకులు సకల దేవతలకు బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలికినట్లు అయింది పుట్ట బంగారం తీసుకొచ్చి కలశాలలో నవధాన్యాలు మొలకెత్తించడం వంటి పూజాకార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బుక్క సముద్రం జగదీశ్వరరెడ్డి కార్య నిర్వహణ అధికారి బి.వి నరసయ్య ఆల య సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాలలో భయం.. భయం...

మొదటిపేజీ తరువాయి

కార్యకర్తలు మాత్రం కేసులలో ఇరుక్కుని జీవితాన్ని సర్వనాశనం చేసుకోవాల్సి వస్తుందని, ఇప్పటికే అలా జీవితాన్ని కోల్పోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురు వ్యక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముగిసిన తర్వాత ఏ నాయకుడు మనల్ని ఆదుకోడని, మరి ఎన్నికల సమయంలో వారి మాటలు విని గ్రామాలలో ఘర్షణలకు దిగితే పోలీసుల చర్యలతో జీవితాన్ని కోల్పోవాల్సి వస్తుందని పలువురు హితవు పలుకుతున్నారు. ప్రస్తుతం ఎన్నికలు ముగిసినా జూన్ 4న ఫలితాలు రానున్నడంతో గ్రామాలలో ఘర్షణ వాతావరణం చూసి అనేకమంది భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఎదుటి పార్టీ వ్యక్తులపై ఎటువంటి దాడులు చేస్తారో అని ఎక్కడ చూసినా చర్చలు కొనసాగుతున్నాయి. అయితే గ్రామాలలో ఎటువంటి ఘర్షణ వాతావరణం లేకుండా గ్రామ పెద్దలతోపాటు, పార్టీల నాయకులు కూడా సమన్వయం పాటించి ప్రశాంత వాతావరణంలో నెల కొల్పే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు మేధావులు హితువు పలుకుతున్నారు.

### శాంతిభద్రతల పరిరక్షణ కోసం కేంద్ర బలగాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం గ్రామాలలో ఉన్న ఘర్షణ వాతావరణం తగ్గించేందుకు, ఫలితాల తర్వాత ఎటువంటి హింస జరక్కుండా ఉండేందుకు కేంద్ర బలగాలు రంగంలోకి దిగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫలితాలు తర్వాత పరస్పర దాడులు మొదలయ్యే అవకాశం ఉందని సమాచారం ఉండడంతో కేంద్ర బలగాలను సమస్యాత్మక ప్రాంతాలలో రంగంలోకి దింపరున్నారు. అయితే ఇదే సమయంలో హింసను ప్రేరేపిస్తే మాత్రం అటువంటి వారిపై భవిష్యత్తులో ఎన్నడూ లేని విధంగా కఠిన చర్యలు తప్పవని పోలీసులతో పాటు, ప్రభుత్వం హెచ్చరిస్తుంది. ప్రజాస్వామ్య బద్ధంగా జరిగిన ఎన్నికలలో ఎవరు విజేత అయిన ప్రశాంత జీవనాన్ని గడపాలని, అలా కాకుండా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే మాత్రం ఎంతటి వారైనా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పోలీస్ అధికారులు హెచ్చరిస్తున్నారు. మరి నాయకుల మాటలు విని జీవితాలను నాశనం చేసుకుంటారో లేక ప్రశాంత వాతావరణంలో జీవితాన్ని కొనసాగిస్తారో వేచి చూడాలి...

# పేదలందరికీ ఇండ్లు-ఇండ్ల స్థలాలు సాధించే వరకు ఉద్యమిస్తాం

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కంకణాల ఆంజనేయులు



బద్వేలు, మేజర్‌న్యూస్: బద్వేలులోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొన్న పేదలందరికీ ఇండ్ల పట్టాలు, పక్కా గృహాలు దక్కేవరకు ఉద్యమాలు సాగిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అన్నారు. స్థానిక సుందరయ్య నగర్ లో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు ఇ.రమణ అధ్యక్షతన ఈకార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు ప్రభుత్వాలనుసరిస్తున్న విధానాలతో గ్రామీణ ప్రాంతాలు అస్తవ్యస్తంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు దాని ఫలితంగా గ్రామాల్లో బ్రతుకు భారమై పట్టణాలకు పెద్ద సంఖ్యలో పేదలు వలస వస్తున్నారని తెలిపారు పట్టణాలకు వచ్చిన పేదలకు సంపాదనలో సగభాగం అద్దెలకు సరిపోతుందని జీవనం దుర్భరంగా మారుతున్న అన్నారు ఈ స్థితిలో పేదలందరిని సమీకరించి వ్యవసాయ కార్మిక సంఘం ప్రభుత్వ భూమిలో గతంలో సుందరయ్య కాలనీ ఏర్పాటు చేసిందని అలాగే ఇటీవల కాలంలో 700 మంది పైగా పేదలతో గుడిసెలు వేయించిందని తెలిపారు ఈ గుడిసెలు వేసుకున్న వారంతా రెక్కల కష్టం మీద ఆధారపడి జీవించే నిరుపేదలని ప్రభుత్వం వెంటనే ఏ న్యూమరేడ్ చేసి ఈ పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని పక్కా గృహాలు ముంజలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాన రాజకీయ పార్టీలు పేదలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటూ వారి ముఖ్యమైన సమస్యలను విస్మరిస్తున్నారని అన్నారు మరోవైపు ప్రభుత్వ భూములను కాంట్రాక్టర్లు రియల్ ఎస్టేట్ లు అధికార పార్టీలకు చెందిన నాయకులు అక్రమంగా ఆక్రమిస్తుంటే పాలకులు గుడ్లప్పగించి చూస్తున్నారని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వి.అన్వేష్ మాట్లాడుతూ నిరుపేదలు, అన్ని విధాల అర్హులు నిలువ నీడ లేని వారు జానడు జాగా కోసం ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటే అనేక ఆటంకాలు కల్పిస్తున్నారని అన్నారు పేదలకు అండగా ఉన్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులమీద అనేక కేసులు పెట్టి అరెస్టులు, జైల్ల పాలు చేస్తున్నారని అన్నారు రాబోయే కాలంలో నిరుపేదలందరిని సమీకరించి వారి హక్కుల రక్షణ కోసం ఇళ్ల స్థలాలు, పక్కా గృహాల సాధన కోసం, వారు నివసిస్తున్న ప్రాంతాల్లో మౌలిక వసతుల రూపకల్పన కోసం అనేక ఉద్యమాలు సాగిస్తామని ఆయన అన్నారు ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా పేదలను మోసం చేసే తీరుపై పాలకులను ప్రశ్నిస్తామని పేదల తరఫున పోరాడుతామని ఆయన అన్నారు.నిస్వార్థ ప్రజానాయకుడు,సుందరయ్య నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత నిస్వార్థ ప్రజా నాయకుడు అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాల సాధనకు పునరుంకితమవుదామని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం సుందరయ్య నగర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపాదనే ధ్యేయంగా నేడు రాజకీయ నాయకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. పదవుల సాధన కోసం అక్రమ సంపాదనలు ఖర్చుపెట్టి అంతకు అనేక రెట్లుసంపాదించుకునేందుకు రాజకీయాలను ఒక వేదికగావాడుకుంటున్నారని అన్నారు రాజకీయాల్లో కార్పొరేట్ శక్తులు కమ్యూనల్ శక్తులు తోడై ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కోసమే రాజకీయాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పదవులనే లక్ష్యంతో సుందరయ్య లాంటి మహానుభావులు రాజకీయాలు నడిపితే నేడు సంపాదన కోసం తమ వారసుల పదవుల కోసం వారి బిడ్డల భవిష్యత్తు కోసం అక్రమ ఆస్తుల రక్షణ కోసం రాజకీయాల్లోకి వస్తున్నారని అన్నారు రాజకీయాలు కలుషితమైన ఈ స్థితిలో నిస్వార్థంగా నిజాయితీగా ప్రజల కోసమే పనిచేస్తున్న సిపిఎం లాంటి కమ్యూనిస్టు పార్టీలను ప్రజలు బలోపేతం చేయాలని కోరారు. సుందరయ్య లాంటి మహనీయుల జీవితాలను అధ్యయనం చేయాలని, వారి ఆశయాలు ఆదర్శంగా తీసుకోవాలని విజ్ఞప్తి,చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివకుమార్,జిల్లా నాయకులు డి.వెంకటేష్, పుల్లయ్య,చంద్ర,నాగేంద్ర, మహిళా సంఘం నాయకులు దుర్గమ్మ, రామసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పి.ఎస్ పుచ్చలపల్లి సుందరయ్యకు ఘననివాళి - సిపిఎం



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : భారత స్వాతంత్ర్య సమర యోధుడు,కమ్యూనిస్టు గాంధీ , కామ్రేడ్ పి.ఎస్ గా పిలువబడే కామ్రేడ్ పుచ్చలపల్లిసుందరయ్య గారి వర్ధంతి సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఏసుదాసు సీఐటీయూ ఆటోస్టాండ్ వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లిసుందరయ్య ఇంకా ప్రతి భారతీయుడి గుండెల్లో చిరంజీవిగా ఉన్నారని అన్నారు. తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తిని రగిల్చి, స్వాతంత్ర్య సమరంలోని ఉప్పు సత్యాగ్రహం లోను, సహాయ నిరాకరణోద్యమం లోను పాల్గొని కారాగార శిక్షను అనుభవించిన భారతస్వాతంత్ర్య సమరయోధుడు.వివాహనంతరం సంతానం తన ప్రజాసేవకు ఆటంకం అని భావించిన ఆయన కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకొని,తండ్రినుంచి వంశపారంపర్యంగా వచ్చిన ఆస్తిని నిరుపేద ప్రజలకు పంచి,తన అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకుని కులవ్యవస్థను నిరసిస్తూ నిరాడంబరతతో ఆదర్శజీవితం గడిపిన మహనీయుడు ఆయన,భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సహా వ్యవస్థాపకులు గా,తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు గా అయన సేవలు చిరస్మరణీయం. జోహార్ పుచ్చలపల్లిసుందరయ్య జోహార్ , అమర్ రహే, ఈ కార్యక్రమం లో సీఐటీయూ పట్టణ కార్యదర్శి దాసరి విజయ్,..ఇంకా,%ని%బాషా, రమేష్,మున్నా, మా భాష,,ప్రభాకర్, నాగేంద్ర పాల్గొన్నారు.

## ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎలాంటి ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి లేదు



మైదుకూరు, మేజర్ న్యూస్ : ఎన్నికల కౌంటింగ్ పక్రియ పూర్తి అయ్యేవరకు ఎలాంటి ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి లేనదని జూన్ 6వ తేదీ వరకు 144 సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ చట్టం అమలులో ఉంటుందని మైదుకూరు డిఎస్పీ వెంకటేసులు పేర్కొన్నారు. జూన్ నెల 6 వ తేది వరకు మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిదిలో ఎలాంటి ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి లేదని, ఉల్లంగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు. జూన్ 6 అనంతరం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ముగిసిన తర్వాత పరిశిలించి ర్యాలీలకు ఊరేగింపులకు అనుమతి స్తామన్నారు, 144 సెక్షన్ అమలులో ఉందని, నలుగురికి మించి గుమికూడవద్దు అన్నారు, అలాగే 30 పోలీస్ యాక్ట్ కూడా అమలులో ఉందని డి.ఎస్పి తెలిపారు. మైదుకూరు, బద్వేల్ పట్టణాలలో అన్ని రకాల దుకాణాలు రాత్రి 9.00 గంటలకు మూసివేయాలని డి.ఎస్.పి తెలిపారు. ట్రబుల్ మాంగర్లు జాగ్రతగా ఉండాలని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని మైదుకూరు డి.ఎస్.పి టి.వెంకటేసులు హెచ్చరించారు.

## బ్రహ్మంగారిని దర్శించుకున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్: జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారినీ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బీజేంద్రనాథ్ రెడ్డి (నాని)ఆరాధన మహోత్సవాల సందర్భంగా దర్శించుకున్నారు. వీరికి బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్షుడు వీరనారాయణ రెడ్డి దగ్గర ఉండి ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఆయన రాకతో మఠం యాజమాన్యం ప్రత్యేక స్వాగతం పలికి తీర్థ ప్రసాదం అందజేశారు. ఆయన వెంట ఆళ్లగడ్డ మార్కెట్ యాడ్ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి బ్రహ్మంగారిమఠం వైఎస్ఆర్సిపి నాయకులు పాల రామి రెడ్డి సచివాలయం ఇంచార్జ్ జోగయ్య పసుపులేటి బ్రదర్స్ వెంకటసుబ్బయ్య వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# నేటి నుంచి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: పెండ్లిమర్రి మండలంలోని వేయినూతల కోనలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త పిన్నపాటి. నరసింహ హరిప్రసాద్ తెలిపారు. 20వ తేదీ కలశ స్థాపన, ఆరాధన, అగ్ని ప్రతిష్ట, మహా మంగళహారతి, ధ్వజారోహణం కార్యక్రమాలను నిర్వహిస్తారు. 21వ తేదీసోమవారం మంగళవారం ఉదయం అష్టోత్తర శత కలశ స్నపనం, రాత్రికి శేష వాహన సేవ, 22వ తేదీ బుధవారం ఉదయం పంచామృత అభిషేకం, వేద పారాయణం, మహా మంగళ హారతి, 23వ తేదీ గురువారం సూర్యప్రభ వాహన సేవ, శ్రీ చక్ర పెరుమాళ్ సేవ, ఉంజల్ సేవ కార్యక్రమాలతో పాటు రాత్రి పదకొండు గంటలకు స్వామి వారి ఊరేగింపు ఉంటుంది. 24వ తేదీ శుక్రవారం ఉదయం 9గంటలకు కళ్యాణోత్సవం, 12 గంటలకు గజవాహన సేవ, సాయంత్రం 6 గంటలకు ధ్వజ అవరోహణం కార్యక్రమాలు ఉంటాయి. ఈ కార్యక్రమంలో భక్తాదులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నరసింహ ప్రసాద్ కోరారు.

## జనవిజ్ఞానవేదిక, ఐలు ఆధ్వర్యంలో లాసెట్ పట్ల అవగాహన



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు స్థానిక పట్టణంలోని జనవిజ్ఞాన వేదిక, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) ఆధ్వర్యంలో శివాలయం వీధిలో నందిని క్లాత్ మార్కెట్‌లో గల జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో లాసెట్ అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ, విద్యార్థులు ,పౌర సమాజం సామాజికంగా ఆలోచించేలా జనవిజ్ఞాన వేదిక పలు రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నది.విద్యార్థులు ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకోవాలన్నారు. హాజరైన అభ్యర్థులకు లాసెట్ పరీక్ష పట్ల అవగాహన కల్పించారు.కరెంట్ ఎఫైర్స్ సబ్జెక్టు ను సివిల్ సర్వీస్ ఫ్యాకల్టీ రవి శంకర్, రీజనింగ్ సబ్జెక్టు ను పి. వి. ఆర్ ఇన్స్టిట్యూట్ ఛైర్మన్ రమణ, స్టడీ ఆఫ్ లా సబ్జెక్టు ను ఏ ఐ ఎల్ యు న్యాయ విద్యార్థుల రాష్ట్రకన్వీనర్ కిరణ్, హరిత బోధించారు. లా సెట్ పరీక్షలో మంచి మార్కులు సాధించాలని, మెరుగైన ప్రిపరేషన్ కు తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక పూర్వ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా అధ్యక్షులు పోలంకి శ్రీరాములు, జెవివి పాట్రన్స్ మురళి గుప్త, ప్రొద్దుటూరు ప్రధాన కార్యదర్శి సునీత, జెవివి ఆరోగ్య విభాగం కన్వీనర్ డా. కె. విజయనాగేంద్ర మరియు కో ఆర్డినేటర్స్ అక్షయ, హాసిని, తేజ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మట్లి టిడిపి సీనియర్ నాయకుడిని పరామర్శించిన సుగవాసి ప్రసాద్ బాబు



వీరబల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని మట్టి పంచాయితీ పెద్దూరుకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు శ్రీరాములు స్కూటర్ లో వస్తూ ప్రమాదవశాత్తు పడి చికిత్స నిమిత్తం రాయచోటిలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేరాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు, ప్రస్తుత టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం సోదరుడు సుగువాసి ప్రసాద్ బాబు ఆదివారం ఆసుపత్రిలో ఆయనను పరామర్శించాడు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మట్లి సర్పంచ్ సోమారపు నాగార్జున చారి మండల టిడిపి అధ్యక్షుడు బాసుగోపాల్ రాజు, భూషయ్య నాయుడు టిడిపి నాయకులతో కలిసి పరామర్శించాడు ఈ సందర్భంగా ఆయన శ్రీరాములకు ధైర్యం చెప్పారు ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటామని తెలిపారు అలాగే ప్రమాద సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదనపల్లె-పుంగనూరు రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం

## ద్విచక్ర వాహనాలను ఢీకొన్న టిప్పర్..
## ముగ్గురికి తీవ్ర గాయాలు- పరిస్థితి విషమం...







మదనపల్లె క్రైమ్, మేజర్‌న్యూస్ : మదనపల్లె – పుంగనూరు రోడ్డులో రోడ్డు ప్రమాదం జరిగింది. టిప్పర్ ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నారు. గాయపడ్డ వారి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనకు సంబంధించి మదనపల్లె తాలూకా పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా కలికిరికి చెందిన హాఫీజ్ అల్లా అలియాస్ బుజ్జి(40), అతని దగ్గర బంధువైన మొలకలచెరువు మండలం బురకాయలకోటకు చెందిన సాహెబ్ పీర్( బైరెడ్డిపల్లి ట్రాన్స్కో లైన్మెన్) (40) ఇద్దరు కలిసి బైక్లో పుంగనూరు వద్ద పెళ్లి పత్రికలు పంచడానికి వెళ్లారు. బంధువులకు పెళ్లి కార్డులు ఇచ్చి తిరిగి మదనపల్లికి బైక్ లో వస్తుండగా 150మైళ్ళ వద్ద ఎదురుగా వస్తున్న టిప్పర్ వీరి బైక్ ను ఢీకొని ఆ వెంటనే మరో బైకును ఢీకొంది. ఈ ఘోర ప్రమాదంలో కలికిరికి చెందిన హాఫీజుల్లా, బురకాయల కోటకి చెందిన సాహెబ్ పీర్, మరో బైక్ లో ట్రాక్టర్ మెకానిక్ రాజశేఖర్(58)లు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డుపై రక్తపు మడుగులో పడి ఉండగా కొత్త ఏండ్లకు చెందిన వెన్నెల కుటుంబ సభ్యులు మరికొందరు కలిసి 108 కు ఫోన్ చేశారు. 108 వాహనం రావడానికి ఒక గంట ఆలస్యం అవుతుందని చెప్పడంతో వారు చేసేది లేక క్షతగాత్రులను వెంటనే ఓ ప్రయివేట్ ఆటోలో చికిత్స కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసు పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు సత్య మరియు వైద్య సిబ్బంది వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. అయినప్పటికీ వారి ఆరోగ్యం మరింత చిందించడంతో చేసేది లేక వారిని వెంటనే బెంగళూరు, వేలూరు సిఎంసిలకు తరలించారు. ఘటన సమాచారం అందుకున్న సీఐ ఎన్ శేఖర్ ఆదేశాలతో ఎస్ఐలు వెంకటేష్, రవి కుమార్ లు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఫలరాజు ఎక్కడ?

**మామిడి రైతులకు ఈ ఏడాది కన్నీళ్లే మిగులుతున్నాయి. కష్ట నష్టాలకు ఓర్చుకుని ఏళ్ల తరబడి తోటలను సాగు చేస్తున్నా.. పంట దిగుబడి రావడం లేదు. వాతావర ణం లో మార్పులు మామిడిపై తీవ్రంగా ఉండడంతో మామిడి రైతులు నష్టపోయారు. కొన్ని చోట్ల ఎండ వేడిమికి మామిడి కాయలు రాలిపోగా, మరికొన్ని చోట్ల మామిడి చెట్లకు రోగం వచ్చి కాయలు రాలి పోయాయి. వేసవి వచ్చిందంటే పండ్లలో రారాజుగా పిలవబడే మామిడిని రుచి చూడని వారు ఉండరు. అలాంటిది ప్రస్తుత మామిడి కాయలు కనిపించడం లేదు. అరకొర మామిడికాయలు మార్కెట్లో దర్శనమిస్తే వాటి ధరలు కొండెక్కి కూర్చున్నాయి. సామాన్య, మధ్యతరగతి ప్రజలు మామిడి కాయలను కొనాలంటే జంకు తున్నారు. మామిడి కిలో రూ.150 నుంచి 200 వరకు మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఈసారి మామిడి దిగుబడి బాగా తగ్గడం తోనే ధరలు మండి పోతున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు.**



రాయచోటి, మేజర్ న్యూస్: మామిడి రైతులకు గతేడాది కంటే ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు అనుకూలించక నష్టపోయారు. కొన్ని చోట్ల ఎండ వేడిమికి మామిడి కాయలు రాలి పోగా, మరికొన్ని చోట్ల మామిడి చెట్లకు రోగం వచ్చి కాయలు రాలిపోయాయి. రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా సుమారు 10వేల ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. రాయచోటి మండలం మాధవరం, గొర్ల ముదివేడు, సంబేపల్లి, చిన్నమండెం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, వీరబల్లి, సుండుపల్లి మండలాల్లో మామిడి తోటలో అధికంగా ఉన్నాయి. మొదట్లో ఎక్కువ మొత్తంలో చెట్లకు పూత వచ్చింది. కానీ ఈసారి వాతావరణ మార్పులు, నాసిరకమైన మందులు పిచికారి చేయడంతో కూడా పూత నిలబడక రాలిపోయింది. వేల రూపాయలు వెచ్చించి మామిడి తోటలకు మందులు పిచికారి చేసిన దిగుబడి రాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

### మార్కెట్లో కానరాన్ని మామిడి పండ్లు..

మధుర ఫలం మామిడి ధరలు ఎండలతో సమానంగా మండిపోతున్నాయి. మార్కెట్లో ఎక్కడ చూసినా కూడా మామిడి పండ్లు కనిపించడం లేదు ఒకవేళ కనిపించినా చాలా తక్కువ మోతాదులో ఉంటున్నాయి. మార్చి చివరి వారం నుంచి ఏప్రిల్ మొదటి వారంలో మార్కెట్ మొత్తం మామిడి పండ్లు కనిపిస్తాయి. ఈసారి మామిడి దిగుబడి తగ్గడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని వ్యాపారులు వాపోతున్నారు. పూత రాకపోవడం వచ్చినా కూడా రాలిపోవడంతో మామిడి దిగుబడిపై ప్రభావం పడింది. మామిడి చెట్లకు శీతాకాలం చాలా ముఖ్యం. ఈ కాలంలోనే మామిడి చెట్లు పూత పూయడం ప్రారంభం అవుతుంది. గత శీతాకాలంలో మామిడి చెట్లకు దట్టంగా పూత వచ్చిన ఆ తర్వాత వాతావరణంలో మార్పులు కారణంగా నిలబడక పోవడం, నాసిరకమైన మందులు ప్రభావంతో పూత నిలబడలేదని రైతులు వాపోతున్నారు. దీనికి కారణంగానే మార్కెట్లో ఎక్కడ మామిడి పండ్లు కనిపించడం లేదు. ప్రస్తుతం వేసవిలో మామిడి పండ్లు లేకపోవడంతో మామిడి ప్రియులు ఏదో కోల్పోయిన భావనలో ఉన్నారు. ఒకవేళ మార్కెట్లో అక్కడక్కడ కొన్ని మామిడి పండ్లు కనిపించిన ఆ పండ్లు కూడా కిలో 150 నుంచి 200 వరకు విక్రయిస్తున్నారు.

### వెలవెల పోతున్న మామిడి మండీలు...

రాయచోటి పట్టణంలో మామిడి కాయలను విక్రయించేందుకు పలు మండీలు ఉన్నాయి. ప్రతి ఒక్క రైతు మామిడి కాయలను ఈ మండీలకు చేర వేసి అమ్ముకుంటుంటారు. ప్రస్తుతం మామిడి దిగుబడి తగ్గడంతో మండీలకు మామిడికాయలు రాకపోవడంతో మామిడి మండీలు వెలవెల పోతున్నాయి. అంతేకాకుండా నియోజకవర్గంలోని ప్రతి ఒక్క మండలంలో కొంతమంది వ్యాపారులు మామిడి షెడ్లను ఏర్పాటు చేశారు. ఆయా మండలాలలోని రైతులు ఆ మామిడి షెడ్లకు మామిడి కాయలను తరలించి విక్రయిస్తుంటారు. ప్రస్తుతం ఆ షెడ్లకు కూడా కాయలు రాకపోవడంతో అవి కూడా వెలవెల పోతున్నాయి.

### వీరబల్లి బెనిషాకు భలే గిరాకీ...

ప్రతి ఒక్కరికి వీరబల్లి బేనీషా అంటే మహా ఇష్టం. ఈ బెనిష రుచి చాలా బాగుంటుంది. ఈ బేనీషాను కొనుగోలు చేయడానికి ఢిల్లీ, ముంబై, కలకత్తా ప్రాంతాల నుంచి వ్యాపారస్తులు వచ్చి కొనుగోలు చేసి తీసుకొని వెళుతుంటారు. ఈ వీరబల్లి బెనిషను మన రాష్ట్రమే కాదు విదేశాలు కూడా ఎగుమతి చేస్తుంటారు. కాబట్టి ఈ బేనీషా కు అంత పేరు వచ్చిందని చెప్పవచ్చును. వీరబల్లి మండలం లో మామిడి తోటలో అధికంగా ఉన్నాయి. ఈ తోటలోని బేనీషా రకం చాలా తీయదనం కలిగి ఉంటుంది. అందుకోసమే మామిడి ప్రియులు ఈ వీరబల్లి బెనిషను ఇష్టపడతారు.

## మహా ప్రసాద వినియోగంతో ముగిసిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవములు



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్: జగద్గురువు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన గురు పూజ మహోత్సవములు ఆరవ రోజు మహా ప్రసాద వినియోగంతో అంగరంగ వైభవంగా ముగిసినట్లు దేవస్థానం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ దేవస్థానం మేనేజర్ ఈశ్వర చారి తెలిపారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో వచ్చిన వేలాదిమందికి భక్తులకు మహా ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ ఉత్సవాల్లో భగవంతుని సేవలో భక్తులు భక్తుల సేవలో అధికారులు ఉన్నారు. పలు సంస్కృతి కార్యక్రమాలు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవాన్ని నిర్వహించారు.



## రాయచోటి కుర్చీ గడికోటదా.. మండిపల్లిదా...?

మొదటిపేజీ తరువాయి

శాతం ఓట్లు పోలై టిడిపికి పట్టం కట్టడానికి సిద్ధపడ్డారని టిడిపి వారు చెప్తున్నారు. ఏది ఏమైనా గతంలో కంటే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎక్కడ గాని రిగ్గింగ్ లు, దొంగ ఓట్లు జరగకుండా ఎన్నికలు జరగడంతో ఓటర్ల నాడి సర్వేలకు కూడా అంత చిక్కకుండా ఉండడంతో ఇరుపార్టీ అభ్యర్థులు అయోమయంలో ఉండగా వారి అనుచరులు మాత్రం మేకపోతు గంభీరంతో లక్షల లక్షలు పందాలు కట్టుకుంటున్నారు. సామాన్య ఓటర్లు మాత్రం ఎవరికీ వేసింది బయట వేయకుండా వైసిపి వారు అడిగితే వైసీపీకే ఓటేసామని టిడిపి వారు అడిగితే టిడిపికే ఓటు వేసామని ఇరు పార్టీ నాయకులను గేమ్ ఆడుకుంటున్నారు. ఏది ఏమైనా జూన్ 4 వరకు వేచి చూడాల్సిందేనని మేధావి వర్గం అనుకుంటున్నారు.

### వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు, - మునిసిపల్ వైస్ చైర్మన్ పాత బంగారు రెడ్డి పైన కేసు నమోదు

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : విధులకు ఆటంకం కల్పించారనిస్థానిక వన్ టౌన్ సిఐ శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, అతని బావమరిది మున్సిపల్ వైస్‌చైర్మన్ బంగారురెడ్డి పై పోలీసులు కేసు నమోదు చేశారు.శనివారం కొందరు వైసిపి కార్యకర్తలను వాన్ టౌన్ సీఐ శ్రీకాంత్ కౌన్సిలింగ్ నిమిత్తం స్టేషన్‌కు పిలిపించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాచమల్లు ఆయన బావమరిది బంగారు రెడ్డి అనుచరులతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సీఐ శ్రీకాంత్‌ను బెదిరించి వైసిపి కార్య కర్తలను బలవంతంగా తీసుకెళ్ళారని 353,506 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## బాటిళ్లలో పెట్రోల్, డీజిల్ పట్టవద్దు : అర్బన్ సీఐ

రాయచోటి, మేజర్ న్యూస్: పెట్రోల్ బంకు నిర్వాహకులు బాటిళ్లలో పెట్రోల్, డీజిల్ పోయవద్దని పెట్రోల్ బంక్ నిర్వాహకులను ఈసీ ఆదేశించినట్లు రాయచోటి అర్బన్ సీఐ సుధాకర్ రెడ్డి , ఎస్సై లు భక్తవత్సలం, లోకేష్ తెలిపారు. రాయచోటి ప్రాంతంలో ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు వాహనాల్లో మాత్రమే ఇంధనం నింపాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పెట్రోల్ బంకుల లైసెన్స్‌లు రద్దు చేస్తామని ఈసీ హెచ్చరించిందన్నారు. ఈ మేరకు అన్ని బంకుల యజమానులకు నోటీసులు పంపిందన్నారు. పోలింగ్ తర్వాత ఏపీలో పలుచోట్ల హింసాత్మక ఘర్షణల నేపథ్యంలో ఈసీ ఈ ఆంక్షలు విధించినట్లు ఆయన తెలిపారు. ఈసీ ఆంక్షలను రాయచోటి అర్బన్, మండలంలోని పెట్రోల్ బంకు నిర్వాహకులు తప్పకుండా పాటించాలని సీఐ సుధాకర్ రెడ్డి సూచించారు.